


# మరోప్రేమ

## డా॥ పోతుకూచి వెంకటేశ్వర్లు

ప్రతి రోజూలాగానే సాయంత్రం అయేటప్పటికి మా లక్ష్మి బడ్డీకొట్టు దగ్గరకు చేరాడు వెంకన్న.

అలనా పాలనా లేక వెంకన్న అలా వున్నాడు కాని, అదే యింటిపట్టున వున్నట్టయితే యీపాటికి వయసు పొంగుతో వస్తాదులా వుండాల్సింది. చిన్నతనంలోనే యింటి నుంచి పారిపోయి వచ్చి యీ వూళ్లో స్థిరపడ్డాడు. కష్టంతో కండలు పెంచ-లేకపోయాడు. అయినా నమ్మకస్థుడుగా ఆ సెంటర్లో పేరుంది. పగలంతా ఏదో పని చేసుకుని సాయంత్రం వేళకు లక్ష్మి బడ్డీకొట్టు చేరుకుని ఓ పొగాకు పాయ తీసుకుని కొట్టు ముందున్న బల్లపై కూర్చుని రాజకీయాలనుంచి సినిమారంగం వరకు ఏదో వొకటి వాగుతూనే వుంటాడు.

ఓ మూల బేరం చూసుకుంటూనే లక్ష్మి యీడి మాటలు చేష్టలు గమనిస్తూనే వుంటుంది. లక్ష్మి వంటి మెరుపుచేతనో కళ్లల్లోని కాంతి చేతనో వయసులో వెంకన్న కన్నా పెద్దదే అయినా కండల బిగిసడలకపోవటంచేత నేవళంగానే కనబడుతుంది. ముచ్చటగా కొవ్వు కరగని ఆ విగ్రహం వయసు మళ్లిన వారిలో కోరికలు రగులుస్తుంది. వయసులో వున్న వాళ్లకి క్లైమాక్సిస్తుంది. కుర్ర-కారులో కోరికలు రేకెత్తిస్తుంది. అందుకె ఆ బడ్డీ-కొట్టుకు గిరాకీ; ముఖ్యంగా యువతరం అనుకునే వాళ్లు అక్కడే బేరం చేస్తారు.

పైకి అలా అగుపించే లక్ష్మి మనసులో దిగులు సుళ్లు తిరుగుతూనే వుంటుంది. అది ఎవరికి తెలు-స్తుంది, ఎవరితోచెప్పుకుంది గనుక. పెళ్లయిందన్న పేరేగాని సూరిగాడితో సరిపడా సరసమాడింది తక్కువే! ఆడికి బుద్ధి కుదురుతే పగలు పనికి వెళ్తాడు – లేకపోతే కొట్టు కానుకుని పాకలో తొంగుంటాడు. బేరమంతా లక్ష్మే చూసుకుంటుంది.

వాడి కార్యక్రమాల్లో ఠంచనుగా వుండేది వొక్కటే – సాయంత్రం అయేసరికి సారా అంగడికి వెళ్లి చిత్తుగా తాగి యిళ్లు వొళ్లు గుల్ల చేసుకోవటం.

అదేమిటో గాని ఆడు సారా కొట్టుకు చేరటం వెంకన్న బడ్డీకొట్టు చేరుకోవటం రివాజు. వెంకన్న యధాలాపంగా ఓ పొగాకు కాడ అందుకుని పాయి చీల్చి ఓపాయి బొడ్డులో దోపుకుని రెండో దాంతో సుతారంగా చుట్ట తయారు చేస్తాడు. అలవాటుగా అగ్గిపెట్టి అందిస్తుంది లక్ష్మి. అనుకోకుండానే ఆ చుట్టను మునిపళ్ల మధ్యలో యిరికించి కుడిచేత్తో అగ్గిపుల్ల గీసి వెడమచేయి గాలికి అడ్డుగా వుంచి చుట్ట వెలిగిస్తాడు. అగ్గిపెట్టి కొట్టులోకి విసిరి తుబుక్కున ఉమ్మేసి చుట్ట ఆరిపోకుండా చివర్న వేళ్లతో అదుముతూ చుట్టను గుండ్రంగా తిప్పుతూ గట్టిగా దమ్ములాగి గుండెల్లోంచి పొగ వొదుల్తూ చిటికన వేలుతో నుసి దులుపేస్తుంటే ఆడివంక తదేకంగా చూస్తూ – ఆ పొగ గుబురులో లక్ష్మి ఎన్నో వూహించుకుంటుంది.

ఆ రోజు అలాగే జరిగింది. యింతలో వెంకన్న మొదలెట్టాడు.


"ప్రేమనగర్" బొమ్మ చూసావంటే. అందులో నాగేశ్వరరావు పాట అదే – బిచ్చగాడిననుకున్నావా, ప్రేమ బిచ్చగాడి ననుకున్నావా? అని బలేగా చేసాడు కదూ? బిచ్చగాడంటే గుర్తొచ్చిందీ. అందులో

# పిల్లదాని వంటి తెల్లదనం పరంపరాగతమా కేవలం—చెప్పవే ఓ మనసా!

మీ కళ్ల రంగు, ముఖ ఆకారం, మీ ఎత్తు, తెల్లని శరీర ఛాయ— ఇవన్నీ సాధారణంగా వంశపారంపర్యంగా వస్తాయి. మీకు తెల్లని వంటి ఛాయ వచ్చినా, అది అలాగే నిలిచి వుండకపోవచ్చు. దానికి కారణం, ఏళ్లు గడుస్తూన్న కొద్దీ మీరు నల్లబడుతూ ఉండటమే.

## మీ చర్మం రంగును నిర్ణయించేది ఏమిటి?

మీ చర్మం లోపల మెలానిన్ అనే నల్లని రంగు పదార్థం వుంది ఇది చర్మంలో ఎంత ఎక్కువగా వ్యాపిస్తే మనుషులు అంత నల్లగా కనబడతారు. మీ చర్మం రంగు మీద ప్రభావం చూపే బయటి కారణాలు కూడా ఉన్నాయి. ఎండలో మీరు బయటకి వెళ్లినప్పుడు సూర్యరస్మిలోని అల్ట్రావయొలెట్ కిరణాలు మిమ్మల్ని మరింత నల్లబరుస్తాయి.



## వంటి ఛాయను పెంచడానికి సరియైన పద్ధతి ఏదైనా ఉందా?

ఉంది. మొట్టమొదటిసారిగా సాధించిన ఓ వైజ్ఞానిక విజయం ఫెయిర్ అండ్ లవ్‌లీ....నల్ల చర్మాన్ని తెల్లపరిచే క్రీమ్. ఇది మీ చర్మం నల్లబడటాన్ని అరికట్టి తిరిగి ఎర్రగా రంగు తేలేలా చేస్తుంది.

## ఫెయిర్ అండ్ లవ్‌లీ ఎలా పనిచేస్తుంది?

లోపలా, బయటా 2 విధాలుగా.

చర్మం లోపల: ఫెయిర్ అండ్ లవ్‌లీ క్రీము చర్మం అడుగున మృదువుగా, సురక్షితంగా పనిచేసి, నల్లబడుతున్న చర్మం తిరిగి రంగు తేలేలాగ చేస్తుంది.

చర్మం బయట: ఫెయిర్ అండ్ లవ్‌లీలో గల 'సూర్యరస్మిని వడబోసే' ప్రత్యేక పదార్థాలు: అల్ట్రా వయొలెట్ కిరణాలు మీ చర్మాన్ని నల్లబరచకుండా అడ్డగిస్తాయి. అయినప్పటికీ, సూర్యరస్మిలోని ఆరోగ్యమంతటినీ మీరు పూర్తిగా పొందగలుగుతారు.

## రంగు తేలడానికి కేవలం 6 వారాలు!

ఫెయిర్ అండ్ లవ్‌లీని ఆరు వారాలపాటు క్రమం తప్పకుండా రోజుకు రెండుసార్లు రాసుకోండి. మొదట చర్మంమీద కాస్త జిమజిమలాడవచ్చు. ఫెయిర్ అండ్ లవ్‌లీ పనిచేస్తున్నదనడానికి అది నిదర్శనం. ఆరు వారాల్లో ఖచ్చితమైన తేడా మీకు కన్పిస్తుంది, ఇతర్లకీ కన్పిస్తుంది. క్రమం తప్పకుండా వాడుతూ ఉండండి, ఫెయిర్ అండ్ లవ్‌లీ శరీర ఛాయలో అలాగే వుంటారు.

ఫెయిర్ అండ్ లవ్‌లీ గురించి మీరు మరిన్ని వివరాలు తెలుసుకోవాలనుకుంటే ఈ చిరునామాకు వ్రాయండి:

FAIR & LOVELY ADVISER,
P. O. BOX 758,
BOMBAY 400 021.




**ఫెయిర్ అండ్ లవ్‌లీ**

నల్ల చర్మాన్ని ఎర్రపరిచే క్రీమ్

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

ఇది సహజంగా, మృదువుగా మీ వంటి ఛాయను పెంపొందిస్తుంది.

LINTAS FALOV 31 2316 TL

# ప్రశ్నావళి

**కె. రామలక్ష్మి**

**డి. వి. ఆర్. – కాకినాడ**

మంచి జోకు అంటే ఏమిటి?

★ మంచి జోకు మేకపిల్లలా కరవాలి గాని కుక్కలా కాదు.

**జి. ఎన్. – విజయవాడ**

ఏమీ చదవకుండా బి. ఏ. ప్రైవేటుగా కడితే విలువ లేదంటారు. నిజమేనా?

★ డిగ్రీకే విలువిచ్చే యీ రోజుల్లో ఎలా వచ్చినా దాని విలువ దానిదే. కాలేజీకి వెళ్ళి చదువుకున్న ఉత్సాహం వుండదు. అంతే తేడా. నాకు తెలిసి అంచెలంచెలుగా పైకి ప్రాకి – డాక్టరేట్లు తెచ్చుకుని ముఖ్య స్థానాలలో వున్న వారెందరో వున్నారు.... చదవండి.

**కె. పి. ఎల్. – ఆళ్ళగడ్డ**

పెళ్ళి ఎందుకు చేసుకోవాలి? పెళ్ళి చేసుకున్నప్పటి నుంచి నన్ను వేధిస్తున్న ప్రశ్న యిది?

★ పెళ్ళి చేసుకున్నాక యిలాంటి ప్రశ్న వేసుకోవడం దండగ. అసహ్యించుకుంటూ ఏ పనీ చేయకూడదు. ముఖ్యంగా సంసారం.

**కె. వి. ఆర్. – కాకినాడ**

మీరు బి.సీనా? నిజం చెప్పండి.

★ నిజమేనయ్యా బ్రాహ్మణ కాస్టు!

**కె. వి. ఆర్. – భీమారావుపేట**

రానున్న పార్లమెంటు ఎన్నికలలో పోటీ చెయ్యకూడదా! తప్పక గెలుస్తారు.

★ ఎలా చెప్పకలరు స్వామీ?! రాజకీయాలంటే ఆషామాషీ కాదు- అదో పెద్ద పన్నాగం! నాకస్సలు సరిపడదు.

**ఎమ్. ఎ. – న్యూఢిల్లీ**

ముఖచిత్రం మీద మీ ఫోటో వేస్తే?

★ పై వారం స్టెయికార్డరు తగ్గించాలి!

మీరింత రచయిత్రి కావటానికి కారణం మీ అమ్మా, నాన్నలేనా?

★ కాదు. గోరాశాస్త్రిలాంటి హితులు.

ఆడవారు వ్యభిచార గృహాలకి ఎందుకు బలి అయిపోతున్నారు?

★ దేనితోనైనా వ్యాపారం చేయకల ధీమాగల కొందరు వ్యాపారుల దయవలన.

మీరు ఢిల్లీ వచ్చినప్పుడు చాలా అందంగా వున్నారు. ఇప్పుడెలా వున్నారో?

★ అయ్యో! యింకా అందంగానే వుండి వుంటాను యిష్టమైన వారి కళ్ళకి!

**జి. కె. ఆర్. – హిందూపూర్**

కత్తికి కత్తే జవాబు. ముల్లుకి ముల్లే జవాబు సమాధానం అయినప్పుడు మానభంగానికి మానభంగమే జవాబు ఎందుకు కాకూడదు?

★ ఏం చేయాలంటారు? మానభంగం చేసినవాడి అక్కనో చెల్లెల్నో తల్లినో పెళ్ళాన్నో- ఆమె అన్నో మొగుడో ప్రియుడో రేప్ చేస్తే– న్యాయం జరుగుతుందా? ఇవన్నీ సినిమా సంఘటనలు.. జీవితం యింత భయంకరంగాను వుంటే- మనం ఆటవిక దశకు మరలినట్టు.

**ఆర్. కె. – ఖమ్మం**

ప్రేమించి మోసం చేసిన అమ్మాయిని ఏమనాలి?

★ ఎదో అనడం ఎందుకయ్యా, కాస్త దూరదృష్టి కల్గినదని- అనుకోకూడదూ?

**ధాంశ్రీ. – భట్టిప్రోలు**

అడగాలని వుంది. ఒకటడగాలని వుందీ....

★ ఆ ఒక్కటీ అడక్కు ధాంశ్రీ! లాభం లేదు.

**జి. సి. డి. కె. – బుసావల్**

మీ స్త్రీ పక్షపాత బుద్ధివలన స్త్రీ మీద వున్న సద్భావం మంట కలిసిపోతోంది...

★ ఎవరికి? మీకా?!.... మీ సద్భావం- నిజం వినగానే- మంట కలిసిపోయేటంత బలహీనమైనది కనుకనే- అలా అన గలిగారు.....

**వై. ఆర్. కె. – శ్రీకాకుళం**

కె. రా. గారూ హోమో సెక్సుయల్ అంటే ఏమిటి?

★ ఈ ప్రశ్న నన్ను కాదు అడగవలసింది- దాంపత్య దీపికకో ఏ సెక్సు పత్రికకో రాయండి- వివరిస్తారు!

**ఎ. ఎ. కె. – అర్మూరు**

అందరూ ఐకమత్యంగా కలిసి ముందడుగు వేసేది ఎప్పుడు?

★ అందరూ- కలిసి వేయలేనిదే- ముందడుగు. □

---

## మరో ప్రేమ

ఎన్ని రకాలనుకున్నావ్? తెలివితక్కువది 'యింత కవళం పడెయ్యి తల్లీ, అంటె గడుసువాళ్ళు' 'భవతీ బిక్షాందేహి' అంటే దీనులు దారుణంగా 'రెండు రోజుల్నుంచి తిండిలేదు – డొక్కలు ఎండిపోయినాయి – నిన్నటినుంచి పిల్లాడికి పాలు యిద్దామంటే చుక్కకూడా చేపకుండా వుంది. యింత చల్లి పడెయ్యి తల్లీ' అంటూ ప్రాధేయ పూర్వకంగా మోకరిల్లుతె'

వెంకన్న ఆగి చుట్ట నోట్లో పెట్టుకుని గుఫ గుఫమని దవడలు తాటిస్తూ లాగి గాండ్రించి వుమ్మేసి – తిరిగి 'ధనికులు వీళ్ళని చూసి అహంకారులయితే యిది మామూలే అన్నట్టు 'గేటుబయటకుపో' అని అదిలిస్తారు లేదా కామ్‌గా కుక్కని వదులుతారు. స్తోమత వుండి దానగుణంలేని వారయితే 'ఛా – ఛా – గుండులా వున్నావ్- ఏదన్నా పని చేసుకోరాదు' అంటూ విదిలించుకుంటారు. ఉన్నంతలో గొప్ప చూపెట్టుకోదలచిన కొందరు నాలుగు మెతుకులు విదులుస్తారు. శ్రీమంతులు కాకపోయినా కరుణ వున్న వాళ్ళు ఏదో నాలుగు గింజలు రాల్చటానికి ప్రయత్నిస్తారు. అదీ కుదరనప్పుడు గుడ్ల నిండా నీరు నింపుకుని నోట్లో గుడ్డ కుక్కుకుని తల ప్రక్కకు త్రిప్పుకుంటారు....'

'ఒరేయ్ యివన్నీ ఎందుకు గాని. యీ జన్మకి నీకిక పెళ్ళవదు- నాకు నలుసూ కలగదు గాని- మాతో వుండిపోరా.' అంటూ లక్ష్మి అదోలా చూసింది.

'అదేలా సాధ్యపడుతుందే– అటు లోకం– యిటు వీడు....' ఏదో చెప్పబోతుండగా ఓ నడి వయస్కుడు అటుగా వచ్చి 'సూరిగాడు ఆ సెంటర్లో రక్తం కక్కుకుని పడిపోయాడు– ప్రాణం వున్నట్టు లేదు' అంటూండగానే– అప్రయత్నంగా 'అమ్మా' అంటూ లక్ష్మి గుండెలమీద వొదిగిపోయిన వెంకన్న తలమీద అక్షింతల్లా రెండు కన్నీటి చుక్కలు 'ఒరేయ్ వెంకన్నా– ఏడుస్తే ఏం లాభంరా? ఎంత ప్రయత్నించినా మామ ఆ అలవాటు మానకపోయె. జరగాల్సిందే. 'లే– కొడుగ్గా నీవు చేయాల్సిన పని చెయ్యి'

అంతే తేరుకున్న వెంకన్న సూరిగాడి తలకి కొరివి పెట్టాడు.

లోకం ఆ యిద్దర్నీ ఎలా అర్థం చేసుకున్నా, ఏం అనుకున్నా ఆ రోజు నుంచి లక్ష్మి, వెంకన్న– తల్లీ కొడుకుల్లా ఆ గుడిసెలోనే వుండిపోయారు. □